




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 10 ఫిబ్రవరి 2026


# కొత్త తరహా రియల్ ఎస్టేట్ వెంచర్లు?

- ⇨ వ్యవసాయ భూములపై గ్రూప్ రిజిస్ట్రేషన్లు
- ⇨ అనుమతులపై అనుమానాలు
- ⇨ హెచ్ఎండిఏ నిబంధనలకు తప్పించుకునే యత్నమా?



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని ఓ మేజర్ గ్రామపంచాయతీ శివారులో కొత్తరకం రియల్ ఎస్టేట్ వ్యాపారానికి రంగం సిద్ధమవుతోందన్న చర్చ జోరుగా సాగుతోంది. ఒక ఎకరా 20 గుంటల భూమిని సుమారు 20 మంది పేర్లపై రిజిస్ట్రేషన్ చేయిస్తూ, వ్యవసాయ భూమిని వ్యవసాయ తరహా భూమిగానే చూపించి 220 గజాల లోపు గృహ నిర్మాణాలు చేపట్టేలా ప్లాన్ రూపొందించినట్లు సమాచారం.

పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని కుటుంబ సభ్యులు, స్నేహితుల పేర్లపై రిజిస్ట్రేషన్లు చేయించి, అందరూ గ్రూపుగా ఏర్పడి రోడ్లు, డ్రైనేజీలు వేసుకుని స్వంతంగా ఇళ్ల నిర్మాణాలకు సిద్ధమవుతున్నారని స్థానికంగా చర్చ సాగుతోంది. ఈ వెంచర్‌కు వెళ్లేలా గతంలో ఏర్పాటైన అప్రోచ్ రోడ్డు వెడల్పు కేవలం 20 అడుగులే ఉండటం గమనార్హం.

మిగతా 2 లో..

## అందోల్‌లో కుటిమ పరిశ్రమలు

# ఏర్పాటు చేస్తాం

- ⇨ నిరుద్యోగ సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ⇨ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ...
- ⇨ అందోలు జోగిపేట మున్సిపాలిటీలో మంత్రి పర్యటన...



**అందోల్ మేజర్ న్యూస్:**

అందోల్ ప్రాంతంలో కుటిమ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ భరోసానిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం అందోలుజోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 2,3,20,9, 10 వార్డులోల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో మహిళలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అందోలుజోగిపేట

మిగతా 2 లో..

## ఖేడ్ లో కాంగ్రెస్ కు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

4 లో..

## రసాయన పరిశ్రమల్లో భద్రత ఎంతో ముఖ్యం

6 లో..

## సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీల ప్రారంభం



5 లో..

## ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే మున్సిపల్

# ఎన్నికల పోలింగ్ ,కౌంటింగ్

### తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ ఎం .మకరందు ఐఏఎస్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన అనుసరించే మున్సిపల్ పోలింగ్ ,కౌంటింగ్ లను నిర్వహించాలని ఎన్నికల సంఘం అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ మకరందం అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను, రిసెప్షన్,కౌంటింగ్ కేంద్రాలతో పాటు తూప్రాన్ పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ మకరందు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ పోలింగ్, కౌంటింగ్ లతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా జరగాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ ఎలక్షన్ కమిషనర్ మకరందుకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్,అదనపు ఎన్నికల అధికారి నగేష్ లు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సరళి పై చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ,డీఎస్పీ, సి ఐ, ఎస్ ఐ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు 8 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేయిస్తా

4 లో..

## చేర్యాల యువ ఫోటోగ్రాఫర్‌కు జాతీయ స్థాయి గుర్తింపు



7 లో..

# ఘనంగా పిఆర్ టియూ ఆవిర్భావ దినోత్సవం




**మునిపల్లి, మేజర్ న్యూస్ :**

పిఆర్ టియూ ఆవిర్భావ సంఘం భాగంగా సంఘ ఉన్నతికి విశేషంగా కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రయ్య, సంగమేశ్వర్ లకు, అలాగే మండలంలో ఈ సంవత్సరం పదవీ విరమణ పొందుతున్న మునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశోక్ కుమార్, ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాశం, బోడపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం లకు ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి భీమ్ సింగ్, మునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి లను పిఆర్ టియూ సంఘ మునిపల్లి మండలశాఖ పక్షాన ఘనంగా సత్కరించారు. పతాకావిష్కరణ అనంతరం మునిపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులందరికీ పీఆర్టీయూ సంఘం పక్షాన పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మునిపల్లి మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా జీతభత్యాలు, సౌకర్యాలు అనుభవిస్తున్నారంటే అందుకు ప్రధాన కారణం పీఆర్ టీయూ 55 సంవత్సరాలుగా సాగించిన నిరంతర, అవిశ్రాంత పోరాటాల ఫలితమే అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు చేసే పని ఒక్కటే అయినప్పటికీ, జీతభత్యాలు, పెన్షన్, లీవులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పండుగ అప్పు, ఎడ్యుకేషన్ లోన్, మెటర్నిటీ లీవ్, దహన సంస్కార ఖర్చులు వంటి ప్రతీ అంశంలో తీవ్ర వ్యత్యాసం ఉండేదని తెలిపారు. అదేవిధంగా 61 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు పెంపు, సిపిఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్, డెత్ కమ్ రిటైర్మెంట్ గ్రాట్యుటీ, రిటైర్డ్ ఉద్యోగులకు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ఏజ్ లిమిట్ ని సాధించామని, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులతో పాటు కేజిబివి సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ విద్యా సంస్థల్లో పని చేసే సిఆర్ టి లకు 180 రోజుల మెటర్నిటీ లీవ్ 12 నెలల జీతం, అలాగే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పిఆర్ సి బదిలీలు ఇతర సమస్యల పరిష్కారం లో కూడా పిఆర్ టియూ కీలకంగా కృషి చేసిందని పేర్కొన్నారు.సీపీఎస్ రద్దు కోరుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 1న 30 వేల మంది ఉపాధ్యాయులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ, పంచాయతీరాజ్, మోడల్ స్కూల్, కేజిబివి ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి సిపిఎస్ రద్దు, పెండింగ్ లో ఉన్న కరువు భత్యాలు, మెరుగైన పిఆర్ సి సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కూడా ఉపాధ్యాయ సమస్యలను సాధించగలిగే ఏకైక సంఘం పీఆర్ టీయూ మాత్రమే అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అనంతరం మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉపాధ్యాయునిగా విధుల్లో చేరి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా మరియు మండల విద్యాధికారిగా పదోన్నతులు పొందడంలో పిఆర్టీయూ సంఘం కీలక భూమిక పోషించిందని తెలిపారు. ప్రస్తుతం అనేక ఉపాధ్యాయ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా ఇతర సంఘాలను కలుపుకుని పోరాటాలు నిర్వహించి అపరిష్కృత సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సురేందర్, మండల విద్యాధికారి భీమ్ సింగ్, మునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఉమేష్, జిల్లా నాయకులు రమణ, వీరయ్య, వెంకటేశం, రాములు, సోమలింగం, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, సిద్ధేశ్వర్, కిష్టయ్య, చంద్రశేఖర్, సూర్యనారాయణ, అశోక్ కుమార్, రాజు,గోపాల్, మనోహర్ రెడ్డి, అజారుద్దీన్, నజీర్ అలీ, మహిళా నాయకులు సంతోషి కుమారి, కల్పన, మధురిమ, అరుణ కుమారి, ఇతర నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అందోల్‌లో కుటిమ పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)



జరుగుతున్నాయని, కానీ వాటి వలన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తమకు లభించడం లేదని, ఆర్‌టీసీ బస్సులు హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద నిలపడం లేదని వారు ఆయన ముందు ప్రస్తావించారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు వ్యాపార రంగాలపై దృష్టి పెట్టాలన్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడర్ వర్కింగ్, కుట్టు మిషన్ వంటి వాటిని ఏర్పాటు చేసుకునేందుకు తనవంతు సహాయ సాకారాలను అందిస్తానని ఆయన హామీనిచ్చారు. అంతేకాకుండా యువతీ, యువకులకు ఉద్యోగాల కల్పనకు పరిశ్రమల ఏర్పాటు చేయిస్తానని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫేడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్,పట్లోళ్ల రేఖా ప్రవీణ్, కోషికే రాజశేఖర్, మర్రి అరుణ ప్రదీప్, కృష్ణ రెడ్డి, సురోత్తమ్‌రెడ్డితో పాటు వెంకట్, ప్రశాంత్, శివ కుమార్, సాయి కుమార్, కుమార్, వసీం, కిరణ్, బద్రి, అఖిల్, మురళి, ఎల్లేష్, వెంకటేశం, జోగినాథ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరహా రియల్ ఎస్టేట్ వెంచర్లు?

(మొదటి పేజీ తరువాయి..)

ఇటీవల కొండాపూర్ మండలం హెచ్‌ఎండిఏ పరిధిలోకి వెళ్లడంతో, 400 స్క్వేర్ యార్డ్స్ లోపు నిర్మాణాలకు హెచ్‌ఎండిఏ అనుమతి తప్పనిసరి అయ్యింది. హెచ్‌ఎండిఏ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపడితే,

- రోడ్ల వెడల్పు
- సెట్‌బ్యాక్స్

గ్రామపంచాయతీకి 10% భూమి అప్పగింత అనివార్యంగా ఇవ్వాల్సి రావడం వల్లే ఈ నిబంధనలకు తప్పించుకునేందుకు కొత్త తరహా వెంచర్ విధానం అమలు చేస్తున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

స్వంతంగా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక, గ్రామపంచాయతీ అనుమతులతో ఇంటి నంబర్లు తీసుకోవచ్చన్న ఆలోచనతోనే ఈ వెంచర్ల ఏర్పాటు జరుగుతోందన్న చర్చ కొనసాగుతోంది. ఈ వెంచర్ల కోసం హెచ్‌ఎండిఏ అనుమతులకు వెళ్తారా? లేక అధికార పార్టీ అండతో అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపడతారా? అన్న ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

ఒకవేళ హెచ్‌ఎండిఏ అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగితే, ప్రభుత్వ ఆదాయానికి భారీ గండిపడే అవకాశం ఉందని, అలాగే భవిష్యత్తులో న్యాయ, పరిపాలనా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# నన్ను గెలిపిస్తే అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు వచ్చేలా కృషి చేస్తా

**జిన్నారం మేజర్ న్యూస్:**

**8 వార్డ్ బిఎస్పి కౌన్సిలర్ అభ్యర్థి శ్యాగ శ్రీలత అశోక్ ముదిరాజ్ చివరి రోజున వార్డులో జోరుగా ప్రచారం**



గడ్డపోతారం మున్సిపల్ కాజిపల్లి లో ఎన్నికల ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. ప్రచారంలో భాగంగా బీఎస్పీ పార్టీ తరపున 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్యాగ శ్రీలత అశోక్ ముదిరాజ్ చివరి రోజున వార్డులో జోరుగా ప్రచార పర్వాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. తనకు అవకాశం కల్పిస్తే ఎనిమిదో వార్డ్ అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటానని ఓటర్లకు భరోసా కల్పించారు. ఇండ్లు లేని అర్హులందరికీ ఇళ్ల స్థలాలు పట్టాలు వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా పేద రైతుల చేలకలను అందించేలా ప్రభుత్వంతో న్యాయపోరాటం చేసేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పక్కగా నీటి వనరుల గణన పూర్తి చేయాలి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

ఫిబ్రవరి 15లోగా నీటి వనరుల గణన పక్కగా పూర్తి చేయాలని ఎమ్మార్వో ప్రభులు అన్నారు. డైరెక్టర్ డి ఈ ఎస్ హైదరాబాద్, సంగారెడి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు తలపెట్టిన చిన్న తరహా నీటి వనరుల గణనను త్వరిత గతిన పూర్తి చేయాలని సోమవారం మండల కేంద్రమైన న్యాల్కల్ ఎమ్మార్వో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రభులు మాట్లాడుతూ చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లతో పాటు బోర్లు, బావుల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన (ఈ నెల 15) గడువులోగా నీటి వనరుల గణనను పూర్తి చేయాలని, సమాచారాన్ని పక్కాగా తప్పులు లేకుండా చరవాణి లో నమోదు చేయాలన్నారు. అలాగే, సర్వేలో వేగం పెంచి పూర్తి చేయాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభినష్ వర్మ, మండల గణాంక అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ లు, జిపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సొసైటీలకు ఎన్నికలా? నామినేషన్‌లా?

## ప్రభుత్వ నిర్ణయంపై ఉత్కంఠ

**కొండాపూర్ మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతు సహకార సంఘాలు (సొసైటీలు) పై కీలక నిర్ణయం తీసుకోనుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటివరకు ఓటు హక్కు ఉన్న సభ్యుల ద్వారా డైరెక్టర్, చైర్మన్, వైస్‌చైర్మన్‌లను ఎన్నికల ద్వారా ఎంపిక చేస్తూ వచ్చిన ప్రభుత్వం, ఈసారి సొసైటీలను నామినేటెడ్ విధానంలో భర్తీ చేయనుందని రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.కొండాపూర్ మండలంలో ఐదు సొసైటీలుకొండాపూర్ మండల ంలో మొత్తం ఐదు సొసైటీలు ఉండగా, నామినేటెడ్ విధానం అమలైతే అన్ని పదవులు ప్రభుత్వ నిర్ణయంతోనే భర్తీ అయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ముందే 'చైర్మన్‌లు ఫిక్స్' అన్న ప్రచారం ఇదిలా ఉండగా, ప్రభుత్వ అధికారిక ప్రకటన వెలువడకముందే సొసైటీలకు చైర్మన్లు ఇప్పటికే అనధికారికంగా ఎంపికయ్యారన్న విశ్వాసనీయ సమాచారం చర్చనీయాంశంగా మారింది. దీంతో సొసైటీలపై రాజకీయ ఒత్తిళ్లు పెరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.రైతుల్లో స్పష్టత కోరే స్వరం నామినేటెడ్ విధానం అమలైతే రైతుల ప్రజాస్వామ్య హక్కులు దెబ్బతింటాయా? లేదా పారదర్శకత పెరుగుతుందా? అన్నదానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు

# ప్రజా సమస్యలను తీర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఖేడ్ మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గజ్జెల కాంతం సోమవారం మున్సిపల్ పట్టణంలోని 9వ మరియు 5వ వార్డ్ 9 వార్డులలో అభ్యర్థి బాణాపురం రాజు కి మరియు కర్ర మహేష్ కి మద్దతుగా గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో సమీపంగా మాట్లాడుతూ, వారి సమస్యలను విని, మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మున్సిపల్ ప్రజలతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారాలు చెప్పారు. పారదర్శకత, జవాబు దారీతనంతో పాలన ప్రజలకు అందించాలని ప్రతిపాదించారు; ఇది ప్రజలలో ఆనందాన్ని రేకెత్తించింది. పట్టణ అభివృద్ధి వివరాలుమున్సిపల్ ఎన్నికల ద్వారా 9వ మరియు 5 వ వార్డులో రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచబడతాయని వివరించారు. పేదలకు ఇళ్లు, ఆరోగ్య శ్రీ, సంక్షేమం కార్యక్రమాలు అమలుకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు; ఇది పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందనీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు గత 10 సంవత్సరాలుగా డ్రైనేజీ నీరు త్రాగునీరు కలుస్తూ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఈ సమస్యల పై స్పందించి సమస్యల పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

# ఖేడ్ లో కాంగ్రెస్ కు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు





**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పట్టణంలో సోమవారం రోడ్ షో మరియు కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నగేష్ కుమార్ శేట్కర్ ముందుగా మంత్రి స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం మంగళ్ పేట్ దుర్గ భవాని అమ్మవారి ఆలయం నుండి బైపాస్ లో గల శివాజీ చౌక్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి రాజీవ్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్లో పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లా డుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ంలో 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాల్సిందేనని ఆ దిశగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని స్పష్టమైన పిలుపునిచ్చారు గత పది సంవత్సరాల కాలం నుండి నారాయణఖేడ్ పట్టణాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం చిన్నచిన్న పనులను కూడా చేయలేక ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురి చేయడం జరిగిందని వారు అన్నారు నారాయణఖేడ్ పట్టణంలో రింగ్ రోడ్డు మరియు అర్బన్ పార్క్, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీటి సమస్య, విద్యుత్ సమస్య లేకుండా ప్రతి ఒక్క కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టామని సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు ప్రతి గల్లీలో వేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో 15 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేత్ర శస్త్ర చికిత్స విజయవంతం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సుశీల నేత్రాలయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో నేత్ర శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగిందని హాస్పిటల్ డైరెక్టర్ సుధాకర్ రావ్ తెలిపారు. కంటి సమస్య ఉన్న రోగులకు వైద్యులు నేత్ర పరీక్ష, లోపం ఉన్న వారికి శస్త్ర చికిత్స దృష్టిలోపం ఉన్నవారికి శస్త్ర చికిత్స అందుబాటులో ఉందని దృష్టిలోపం ఉన్నవారికి అద్దాలు ఇస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీనాజ్ కార్ఖానా, ఫయాజ్ నాగార్జున, శ్రీనివాస్, సాదిక్ మోహన్ రావు, పాండు గురు స్వాములు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అధికారులతో భేటీ

**కొండాపూర్ మేజర్ న్యూస్**



గొల్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి సోమవారం తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్యశ్రీలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులను కలిసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రియాంక, నర్సింలు, వార్డు సభ్యులు మన్నే ఎల్లయ్య, గొల్ల శ్రీకాంత్, వీరారెడ్డి, సుదర్శన్, అన్వర్ పాషా పాల్గొన్నారు.

## చివరి రోజున తన ప్రచారాన్ని జోరుగా నిర్వహించిన పులిమామిడి మమత



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత రాజు దంపతులు తన ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో తాము చేసిన అభివృద్ధి పనుల గురించిన కార్యక్రమాలను ప్రతి ఓటరు మహా శయులకు వివరిస్తూ తాము తాము చేసిన అభివృద్ధి 12 వ వార్డు ప్రజలకు కళ్ళ ముందు కనిపిస్తుందని, ఓటరు మహాశయులందరు గమనించి ఐదు సంవత్సరాలు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు మా సమస్యలుగా భావించి మన వార్డును మరింత భివృద్ధి చేస్తానని పులి మామిడి మమత హామీ ఇచ్చారు. 11వ తారీఖున జరిగేటటు వంటి మున్సిపల్ ఎన్నికలలో 12 వ వార్డు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేసిన బి జె పి కౌన్సిలర్ అభ్యర్థి రవిశంకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని 16 వ వార్డు బిజె పి కౌన్సిలర్ అభ్యర్థి ప్రసాది రవిశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ఈ ప్రచారంలో భాగంగా ఆయన ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. వార్డులోని సమస్యలను తెలుసుకుని, ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా వార్డుకు సంబంధించిన పలు కాలనీల్లో పర్యటించి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను పరిష్కరిస్తారని మాట ఇచ్చారు.ప్రజలకు మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి అంశాలపై తమ ప్రణాళికలను వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు తమ సమస్యలను అభ్యర్థి దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నాయకులు తెలిపారు. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందించడమే తన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో

# బిఆర్ఎస్ జెండా ఎగురుతుంది



### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికలు రాగానే జగ్గారెడ్డికి సదాశివపేట, సంగారెడ్డి పట్టణ ప్రజలు ఒక్కసారిగా గుర్తుకు వస్తారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఉచితంగా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆయనకు అలవాటు ఎన్నికలు రాగానే ఆయన కుటుంబ సభ్యులంతా ప్రచార రంగంలోకి దిగడం కూడా సహజమైపోయిందన్నారు... కానీ ఎన్నికలు పూర్తయ్యాక మాత్రం ప్రజలకు ఎవ్వరూ కనిపించరు. ...ప్రజలను వినోదంతో మభ్యపెట్టే ప్రయత్నాలు ఇక పనిచేయవని, సంగారెడ్డిసదాశివపేట ప్రజలు అన్నీ గమనిస్తున్నారు...ఎన్నికలప్పుడే కాదు, ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకత్వమే కావాలి. .. .సంగారెడ్డి ముఖం చూడను అని ఇక్కడి నాయకుడు ఆనవాయితీగా చెప్పడం ప్రజాస్వా మ్యానికే అవమానం. ...సమావేశాల్లో మాట్లాడే మాటలన్నీ అబద్ధాల పుట్ట.ప్రజలు ఇక ఆ మాటలను నమ్మే స్థితిలో లేరు ...సదాశివపేటలో ప్లాట్లు ఇప్పిస్తామని గాల్లో మాటలు చెబుతున్నారు....నిజంగా దమ్ముంటే మంత్రి, కలెక్టర్‌తో కలిసి అధికారికంగా ప్రకటించాలి లేదంటే ఇవన్నీ ఎన్నికల డ్రామాలే...సర్టిఫికెట్లు ఫేక్ అని అధికారులే చెబుతుంటే,మళ్లీ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. ...పేదలు, బడుగు-బలహీన వర్గాలకే నిజమైన లాభం చేకూరితే మేమే ముందుగా సంతోషిస్తాం. ...మూర్ఖంగా మాట్లాడే నేతలను,నోటికి వచ్చినట్టు మాట్లాడే నాయకత్వాన్ని ప్రజలు ఎప్పుడో తిరస్కరించారు ....అయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్లాట్లు ఎందుకు అడగలేదో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడే సంగారెడ్డి, సదాశివపేట ప్రజలు గుర్తుకు రావడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనం. ..రెండు మున్సిపాలిటీల్లో గెలవలేమని ముందే అర్థమై ఇప్పుడు కుటుంబాల్ని ముందుకు పెట్టి తిరగడం ప్రజలను మభ్యపెట్టే చివరి ప్రయత్నం. ... ముఖ్యమంత్రి, జిల్లామంత్రి ఇంచార్జి మంత్రి కూడా ఈ రెండు మున్సిపాలిటీలపై నోరు విప్పలేకపోవడం ఇక్కడి పరిస్థితితులు తెలుసు. .. జవాబు దారిగ ఉన్న వారు జిల్లా మంత్రి, ఇంచార్జి మంత్రి వారు ఫ్లాట్ గురించి ప్రకటన చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుంది. ..నీతి, నిజాయతీ లేని నాయకత్వాన్ని పక్కన పెట్టి నిజంగా ప్రజల కోసం నిలబడే నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఏ మాట చెప్పినా, ఏ పని చేసినా మేము జవాబుదారీగా ఉంటాం. .. ఆయన మాటలకు ఊసరవెల్లికే కాదు ప్రజల సహనానికే సిగ్గు పడే పరిస్థితి....మీడియా సమావేశం లో మాజీ TNGOs సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఇంచార్జి రాజనర్సు, సోమిరెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు 8 కోట్ల

# అభివృద్ధి పనులు మంజూరు చేయిస్తా



### పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సదాశివపేట పట్టణంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎన్నికల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదాశివపేటలో 26మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు రూ. 8కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేపిస్తాను.పట్టణంలో 2013లో ఇళ్ల స్థలాల పట్టాలిచ్చిన 5,500మందితో పాటు కిరాయి ఇళ్లలో ఉండే వాళ్లకూ ఇంటి స్థలాలు ఇప్పిస్తాను రూ. 150కోట్లు ఖర్చు చేసి రెండేళ్లలో సదాశివ పేట మున్సిపాలిటీకి మంజీరా నీళ్లు అందిస్తాను పట్టణం మధ్యలో అందరికీ అందుబాటులో ఉండేలా పాత ప్రభుత్వాసుపత్రి వద్ద కొత్త భవనం నిర్మిస్తాను మహిళల కోరిక మేరకు సదాశివపేట పట్టణంలో పిల్లలు, యువత కోసం స్విమ్మింగ్ పూల్, స్టేడియం కట్టిస్తాం తట్టుకోలేని కష్టంలో వున్నవాళ్లు నా ఇంటి తలుపు తట్టండి.. మీకు అండగా వుంటా గాంధీ మహాత్ముడి విగ్రహం సాక్షిగా హామీ ఇస్తున్నా.. చెప్పిన ప్రతి మాట నిలబెట్టుకుంటా సదాశివపేట మున్సిపాలిటీలో గాంధీ చౌక్ వద్ద టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్థానిక ప్రజలతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు, అభ్యర్థనలు విన్నారు. తాను ఎమ్మెల్యేగా వున్నా, లేకున్నా ప్రజలకు పనులు చేసి పెడతానని స్పష్టం చేశారు.

**జగ్గారెడ్డి కామెంట్స్**

2013లో తాను సదాశివపేట పట్టణంలోని నిరుపేదలకు 5,500 ఇళ్ల స్థలాల సర్టిఫికెట్లు ఇచ్చానని జగ్గారెడ్డి అన్నారు. కానీ ఈ ఊరి లీడర్ పోలీసులను పెట్టి ఇంటి జాగాల్లోకి రాకుండా పేదలను తరిమేసారని ఆయన అన్నారు పదేళ్లు కేసీఆర్ సీఎంగా, హరీష్ రావు ఆర్థిక వైద్య నీటి వనరుల శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. ఆయన అడిగితే అధికారులు ఆగమే గల మీద పనులు చేసి పెట్టే పరిస్థితి ఉండేది అన్నారు. అయినా సదాశివపేట మున్సిపాలిటీలో ఏ ఒక్క పని చేయలేదన్నారు. 2014 కంటే ముందు తాను చేసిన పనులే ఇప్పటికి ఉన్నాయన్నారు 2023 ఎన్నికల్లో తనను ఓడించేందుకు హరీష్ రావు సంగారెడ్డికి రూ. 27 కోట్లు పంపించారని జగ్గారెడ్డి గుర్తు చేశారు తాను ఎమ్మెల్యేగా గెలిచినా, గెలవకపోయినా ప్రజలకు పనులు చేసి పెడుతూనే ఉంటానన్నారు తట్టుకోలేని కష్టం వస్తే తన ఇంటి తలుపు తట్టాలని జగ్గారెడ్డి ప్రజలకు సూచించారు ఎవరైనా కష్టాల్లో ఉంటే సహాయం చేస్తుంటానని జగ్గారెడ్డి అన్నారు. తన తల్లిదండ్రులు అట్లాంటి పుట్టుకను తనకి ఇచ్చారని చెప్పిన జగ్గారెడ్డి తాను ఈ మాటలు ఓట్ల కోసం చెప్పడం లేదన్నారు. తాను రోజూ పాలిచ్చే ఆవు లాంటివాడినని, రోజు పాలిచ్చే ఆవు కావాలా? ఐదేళ్లకోసారి పాలిచ్చే ఆవు కావాలా? అంటూ ప్రజలను అడిగారు సదాశివపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకునేందుకు వీలుగా 26 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోండి అంటూ జగ్గారెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలోని 37 వ వార్డులో భారీ జనసందోహంతో గడప గడప కు తిరుగుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కరపత్రాన్ని పంచుతూ 37 వ వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఠాకూర్ రమేష్ సింగ్ తమ అమూల్యమైన ఓటును ఫుట్ బాల్ గుర్తుపై వేయాలని అభ్యర్థించారు. వార్డు ప్రజల ఇబ్బందులు, సమస్యలు తనకు తెలుసని భారీ మెజారిటీ తో నన్ను గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 37 వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. అదేవిధంగా 37 వ వార్డు అభిమానులు, మహిళలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూకుడు పెంచిన 35 వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నర్సమ్మ ప్రసాద్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



ఒక్కసారి అవకాశం ఇవ్వండి తాను గెలిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 35 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నర్సమ్మ ప్రసాద్ అన్నారు. మొట్టమొదటిసారి రాజకీయాల్లోకి వచ్చిన నేను, రాజకీయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆమె అన్నారు. మా అధినేత జగ్గారెడ్డి ఆదేశాలతో ఇక్కడ పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని అన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధికి బాటలు వేస్తా

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి లోని 29 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బేగరి శ్రీకాంత్ ఎల్లుండి జరిగే మున్సిపల్ ఎన్నికలలో తనను గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వార్డు ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలు తనను గెలిపిస్తాయని అన్నారు. వార్డులో కాంగ్రెస్ నాయకులు చేసిన అభివృద్ధి శూన్యమని రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని తాను గెలిస్తే కాలనీలోని రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ కచ్చితంగా పూర్తి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే నిధులు ఉపయోగించి కాలనీ అభివృద్ధికి బాటలు వేస్తామని ఆయన అన్నారు. రాజకీయాల్లోకి సేవ చేయడానికి మాత్రమే వచ్చిన నేను ప్రజల కష్టసుఖాలు తెలుసని తనను గెలిపిస్తే వార్డు సర్వతో ముఖాభివృద్ధికి సర్వదా కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

## బహిరంగ ప్రదేశాల్లో సెంచరీ పరిశ్రమ ఘనవేర్థాలు పారబోత

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం పారిశ్రామిక వాడలోని సెంచరీ పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ ఘన వ్యర్థాలను విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశంలో వేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణంతో పాటు సామాన్య ప్రజలకు పరిశ్రమ నిర్వాకంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు ఘటనపై వెంటనే స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పిసిబి ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ రవీందర్ గణ వ్యర్థాలు పారవేసిన ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదించి తగు విధంగా పరిశ్రమపై చర్యలు తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీల ప్రారంభం



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

-సీఎం కప్-2025 జిల్లా స్థాయి క్రీడా పోటీలను సోమవారం సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడలు, సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలను గ్రామస్థాయి నుంచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి, మండలస్థాయి మరియు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ జిల్లాస్థాయి పోటీలు నేడు మరియు రేపు మొత్తం రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిలలో ప్రతిభ చాటిన క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు హాజరయ్యారని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు అఖిలేష్ రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభను చాటి సంగారెడ్డి జిల్లాను మొదటి స్థానంలో నిలిపి సంగారెడ్డి జెండా ఎగురవేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బాస్కెట్బాల్, హ్యాండ్బాల్, కరాటే, వుషు కిక్ బాక్సింగ్, ఫుట్బాల్, ప్రేస్లింగ్, జూడో, బాక్సింగ్ నందు క్రీడాకారులకు క్రీడలు నిర్వహించడం జరిగిందనీ ,ఈ క్రీడలలో 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో మొదటి , రెండవ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.జి.యఫ్. సెక్రెటరి శ్రీనివాస్ , టి.ఎన్.జి.ఓ మరియు అథ్లెటిక్ సెక్రెటరీ జావిద్ అలీ , హ్యాండ్బాల్ సెక్రెటరి విజయ్ , స్విమ్మింగ్ సెక్రెటరి శశ్వంత్ , బాల్ బ్యాడ్మింటన్ విజయ్ బాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి

**జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్**

**పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన అవసరం**

**అడిషనల్ కలెక్టర్ పాండు**



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

ఎన్నికలలో అత్యంత కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన హితవు పలికారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ హాజరై మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు పరిశీలకులుగా మాత్రమే వ్యవహరించాలని, ఓటింగ్ మరియు కౌంటింగ్ రోజుల్లో పూర్తిస్థాయి ప్రక్రియను గమనించి, గమనించిన అంశాలపై నివేదికలను లిఖితపూర్వకంగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు తమ విధులు, బాధ్యతల పరిధిలోనే పనిచేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరించి ఆయా మున్సిపాలిటీల పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లకు బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై మైక్రో అబ్జర్వర్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను సమర్థవంతంగా పరిశీలించగలుగుతారని అన్నారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని, గమనించిన అంశాలను వెంటనే జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అన్ని అంశాలను జాగ్రత్తగా గమనిస్తూ, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలు , తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎన్నికల శిక్షణల నోడల్ అధికారి రామాచారి, డీఈఓ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ నర్సింగ్, మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పటాన్ చేరు మండల పరిధిలోని క్యాసారం గ్రామంలో నిర్మిస్తున్న మల్లన్న ఆలయ నిర్మాణానికి సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శ శ్యామ్ రావు సోమవారం రూ. 25000 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు సహకారం అందించాం అని తెలిపారు. నియోజకవర్గంలోని భక్తులు నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఆలయ నిర్మాణాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి మహేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన....

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

**భక్తుల భద్రత సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి...అధికారులు**



అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మహాశివరాత్రి జాతర పురస్కరించుకొని, భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లను మూడు శాఖల అధికారుల బృందం సోమవారం పరిశీలించారు. ట్రాఫిక్ ఎస్పీ, డి.ఎస్.పి, తహసిల్దార్ వెంకటేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ మరియు సిఐ నరేష్ సోమవారం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి మహా జాతర ఏర్పాట్ల పై విస్తృత పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శశిధర్ గుప్తా , ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... మహాశివరాత్రి సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర అంగరంగ వైభవంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నాం,బత్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలపై దృష్టి పెట్టాం, భద్రత, త్రాగునీరు, పారిశుద్ధ ఏర్పాట్ల పై పరిశీలించిన అధికారులు అని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ పార్కింగ్ సౌకర్యాలపై సమీక్షంగా అధికారులతో విస్తృత పరిశీలన చేశామని తెలిపారు. వైద్య శిబిరాలు నిత్యావసర సేవలు ఏర్పాట్లపై సూచనలు చేపట్టామని అన్నారు. జాతర రోజుల్లో బీరంగూడ గుట్ట నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. మహాశివరాత్రి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నమని తెలిపారు.

# పాలకమండలి కోసం దరఖాస్తు చేసుకోవాలి.....

**ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీధర్ రెడ్డి....**

**మద్దూర్/దూల్మిట్ట,మెజర్ న్యూస్...**

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పాలక మండలి ఏర్పాటు కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ధార్మిక, హిందూ మత సంస్థలు దేవదాయ సంస్థల చట్టం 1987 చట్టం 30/87 లోని సెక్షన్ 15లో ని సబ్ సెక్షన్ 2 ప్రకారం హైదరాబాదులోని దేవాదాయ శాఖ కమిషనర్ ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వ్యక్తులు 20 రోజుల వ్యవధిలో చట్టంలోని సెక్షన్ 17 లోని ఉప సెక్షన్లు మూడు కింద నిబంధనలోని ఫారం టు ద్వారా నిర్దేశించిన ప్రొఫార్మాలో ధర్మకర్త పదవి కోసం దరఖాస్తులను సంబంధిత దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కు పంపించాలని కోరారు.

# రసాయన పరిశ్రమల్లో భద్రత ఎంతో ముఖ్యం

## తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వై.మోహన్ బాబు




**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం పారిశ్రామిక వాడలోని మైలాన్ పరిశ్రమలో పరిశ్రమల్లో భద్రతపై వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వై.మోహన్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఆయన పారిశ్రామికవేత్తలకు భద్రతపై సంపూర్ణంగా అవగాహన కల్పించారు. జీరో యాక్సిడెంట్ లక్ష్యాలను సాధించేందుకు పారిశ్రామికవేత్తలు కృషి చేయాలన్నారు. అప్పుడే ప్రమాదాల నివారణ జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. రసాయన పరిశ్రమల తో పాటు ఇంజనీరింగ్ పరిశ్రమలలో ప్రమాదాల నివారణ అంశాలలో ముందస్తు భద్రత అంశాలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన పలు ముఖ్యమైన అంశాలను వివరించారు. కేవలం చట్టపరంగా మాత్రమే కాకుండా నైతిక బాధ్యత వహించాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం ప్రాణ నష్టం తో పాటు ఆస్తి నష్టం పర్యావరణ విఘాతానికి కారకాలుగా మారుతాయని సూచించారు. తద్వారా దీర్ఘకాలిక ప్రభావాలు నెలకొనే అవకాశం ఉందన్నారు. సరైన లేబుల్ లింగ్ ఎం ఎస్ డి ఎస్ ప్రమాద సమాచార వ్యవస్థలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలన్నారు. ప్రెషర్ రిలీఫ్ సిస్టం గ్యాస్ డిటెక్షన్ అలారాలు శ్రద్ధ గల నిర్వహణ సురక్షిత వాతావరణానికి చాలా అవసరమన్నారు. వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించడం విధివిధానాలను పాటించడం అలవాటుగా మారాలని అప్పుడే అత్యవసర సన్నద్ధతతో ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. యాజమాన్యం ఉత్పత్తి లక్ష్యాల మీద కాకుండా భద్రత మీద దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అప్పుడే ప్రమాదాలను నివారించేందుకు వీలుంటుందన్నారు. పాటించవలసిన నియమ నిబంధనలు పాటించి ప్రతి ఉద్యోగి సురక్షితంగా ఇంటికి చేరేలా చూడాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందని సదస్సులో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి నెహ్రూ ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ ఆనందరావు, వైస్ ప్రెసిడెంట్ రాయుడు, మైలాన్ హెచ్ఆర్ సత్యనారాయణ, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- మహిళా నాయకురాలు శశికళ యాదవ్ రెడ్డి రెడ్డి
- మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి తో కలిసి

గడ్డపోతారం కాజిపల్లిలో విస్తృత ప్రచారం



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు శశికళ యాదవ్ బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డిలు కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున చివరి రోజున విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి గడ్డపోతారం మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని ఓటర్లను కోరారు. వార్డులలో సమస్యల పరిష్కారానికి అన్ని విధాల నిధులు సమకూర్చి అండగా ఉంటామని ఓటర్లకు భరోసా కల్పించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చేసిందేమీ లేదని ప్రజాపాలన రేవంత్ సర్కార్ తోనే సాధ్యమని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రచారంలో వారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకుల ప్రచారానికి అడుగడుగున ప్రజల నుంచి ఆదరణ లభించింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, అభ్యర్థులు, ఆకుల మౌనిక రవీందర్ ,మున్సిపల్ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఐ పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్

## సిపిఐ నాయకులు ఇంటింటా ప్రచారం



**చేర్యాల :**
సిపిఐ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాల ద్వారానే అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 11 వ వార్డు సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామగల్ల నరేష్ ను గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం ఎక్కడ సమస్య ఉన్న అక్కడ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించిందన్నారు. అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందన్నారు. చేర్యాల పశువుల అంగడి స్థలాన్ని కాపాడుకుని ఉద్యమంలో అనేక కేసులకు అరెస్టులను లెక్కచేయకుండా పోరాడిందన్నారు. నగరం నడిబొడ్డులో ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని చికెన్, మటన్, కూరగాయల షాపులను తొలగించడాన్ని నిరసిస్తూ చిరు వ్యాపారులకు అండగా నిలబడి పోరాటం చేసిందని గుర్తు చేశారు. పట్టణ ప్రజలకు డ్రైనేజీ, సీసీ రోడ్లు, త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎప్పటి కప్పుడు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ వాటి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. కార్మిక కర్షక విద్యార్థి యువజనలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం కష్టజీవులకు ఏ సమస్య వచ్చినా బడుగు బలహీన వర్గాల పక్షపాతి పార్టీగా ముందుండి పోరాడుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి విద్యావంతుడిగా ఉద్యమకారుడిగా సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా ముందుకు వస్తున్నాడని ఆశీర్వదించి 'కంకి కొడవలి' గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల నాయకులు సుంకోజు రజిత, ముస్త్యాల కనకబాబు, సురేందర్, మల్లేశం, రాములు, తదితరులు పాల్గొన్నారు.



# మళ్ళీ గెలుపు నాదే ఆశీర్వదించండి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
ఎన్నికల్లో మళ్లీ గెలుపు నాదేనని 31 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి విజయేందర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి విజేందర్ రెడ్డి తన ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో తాము చేసిన అభివృద్ధి పనుల గురించిన కార్యక్రమాలను ప్రతి ఓటరు మహా షయులకు వివరిస్తూ తాము చేసిన అభివృద్ధి 31 వ వార్డు ప్రజలకు కళ్ళ ముందు కనిపిస్తుందని, ఓటరు మహాషయులందరు గమనించి ఐదు సంవత్సరాలు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు మా సమస్యలుగా భావించి మన వార్డును మరింత భివృద్ధి చేస్తానని పులి మామిడి మమత హామీ ఇచ్చారు. 11వ తారీఖున జరిగే మున్సిపల్ ఎన్నికలలో 31వ వార్డు ప్రజలందరూ కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో 31వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**చేర్యాల/ మేజర్ న్యూస్**
చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో సపియో నోడల్ ఏజెన్సీ (సాక్షం) ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రన్ని ఏరియా మేనేజర్ యం.సౌజన్య ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల స్వయం ఉపాధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి అని తెలిపారు. ముఖ్య అతిథులు గా సర్పంచ్ మేడబోయిన కుమార్ మరియు ఉప సర్పంచ్ పోలోజు రాజబాబు పాల్గొన్నారు ఈ శిక్షణా కేంద్రం ద్వారా స్థానిక మహిళలు కుట్టు పనిలో నైపుణ్యం సాధించి, ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ జి. వంశీ, మనీషా, గొల్లపల్లి రజిత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పిహెచ్సిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్....

## దంసమైన ఏసీ పరికరాలు...

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**
కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏసీ పరికరాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ధంసమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది.హాస్పిటల్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం పిహెచ్సిలో ఆపరేషన్ గదిలో ఉన్న ఏసీ పరికరాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ పూర్తిగా ధంసమయ్యాయి సిబ్బంది సమాచారం మేరకు డిఎంహెచ్ఓ ధనరాజ్ డిప్యూటీ శ్రీనివాస్ వెంటనే పిహెచ్సినీ సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.గదిలో ఉండే కిటికీల కార్టన్లను విద్యుత్ పరికరాలను ఇతర వస్తువులకు మంటలు వ్యాప్తి చెంది ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేది.ఏదైనా తృటిలో పెను ప్రమాదం తప్పింది. మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని మెడికల్ ఆఫీసర్ను హెచ్చరించారు.

# చేర్యాల యువ ఫోటోగ్రాఫర్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

## వెడ్డింగ్ ఫోటోగ్రఫీ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు

## తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్న అల్లం రవికుమార్



**చేర్యాల/ మేజర్ న్యూస్**

చేర్యాల ప్రాంతానికి చెందిన యువ ఫోటోగ్రాఫర్ అల్లం రవికుమార్ అరుదైన "వెడ్డింగ్ ఫోటోగ్రఫీ బిజినెస్ ఎక్సలెన్స్" పురస్కారానికి ఎంపిక కావడం స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. ఫోటోగ్రఫీ రంగంలో వినూత్న సేవలందిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన ఈ అవార్డుతో మరింత ప్రతిష్ఠ పొందారు. గత నాలుగు దశాబ్దాలుగా చేర్యాల ప్రాంతంలో ఫోటోగ్రఫీ రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ అల్లం శ్రీనివాస్ కుమారుడైన రవికుమార్, తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ నూతన సాంకేతికతకు అనుగుణంగా సృజనాత్మక ఫోటోగ్రఫీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బీటెక్ చదివి లక్షల జీతం వచ్చే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదులుకొని తన అభిరుచికి అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగాన్ని ఎంచుకున్నారు. మారుతున్న డిజిటల్ ట్రెండ్స్‌కు తగ్గట్టుగా వినూత్న శైలిలో ఫోటోగ్రఫీ సేవలు అందిస్తూ పలువురి ప్రశంసలు అందుకున్నారు. చేర్యాల ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన రవికుమార్‌కు ఈ పురస్కారం లభించడం పట్ల స్థానికులు, ఫోటోగ్రఫీ రంగ ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నేత కొమ్మూరి రాకేశ్ రెడ్డి అల్లం రవిని అభినందించి చిన్న వయసులో ఇంతటి గౌరవం దక్కడం చాలా సంతోషమని ఇంకా ఫోటో గ్రాఫర్లో తనదైన శైలిలో ముద్ర వేసుకుని మరింత కనక కనబరచాలని అలానే కుటుంబానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి ఉన్నత శిఖరాలను అవరోదించాలని రాకేష్ రెడ్డి కోరారు.

# కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**చేర్యాల మేజర్ న్యూస్....**

చేర్యాల : చేర్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రం ముగియనుంది. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ చేర్యాల పట్టణంలో గాంధీ చౌక్ నుండి వీరభద్ర థియేటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు వీరితోపాటు గేయ రచయిత సింగర్ మిట్టపల్లి సురేందర్ కూడా ర్యాలీలో పాల్గొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి పనులే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని, ఈ ఎన్నికల్లో ఓటుతో గట్టి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే పల్లా, కారు గుర్తుకు ఓటేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే 3వ వార్డులో బీఆర్ఎస్ మద్దతిచ్చిన సీపీఎం అభ్యర్థి ముస్త్యాల లావణ్యను సుత్తికోడవలి గుర్తుపై గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెండేళ్ల రేవంత్ సర్కార్లో ప్రజలెవరూ ప్రశాంతంగా లేరని, ఆచరణకు సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం 420 ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో షాదీముబారక్, రంజాన్ తోఫా, కమ్యూనిటీ హాళ్ళు వంటి పథకాలు అమలయ్యాయని గుర్తు చేశారు. ప్రస్తుతం రోడ్లు అధ్వానంగా మారడం, కరెంటు కోతలు, చెత్త సమస్యలు పెరగడం అభివృద్ధి కాదని ప్రశ్నించారు. మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగిరితేనే చేర్యాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# మేఘనకు ఘన నివాళులు...

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**




కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో చదువుకున్న మేఘన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. మేఘన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మేఘన14వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా చిత్రపటానికి, ఎంఈఓ బచ్చుల సత్తయ్య విద్యార్థులు సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య ఉపాధ్యాయులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ అమరేందర్ ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య వార్డు మెంబర్లు నరేష్ శ్రీనివాస్ రఘుపతి తిరుపతి శ్రీనివాస్ రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పాలనలో నిర్లక్ష్యం..

**దుబ్బాక మేజర్ న్యూస్....**

## కాంగ్రెస్ ప్రభుత్వంతో దుబ్బాకకు కొత్త ఊపిరి..

## నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చెందింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి చెందుతుందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాక లో గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చెందిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దుబ్బాక పట్టణం మరింతగా అభివృద్ధి చెందుతోందని శ్రీనివాస్ రెడ్డి. స్పష్టం చేశారు. సోమవారం రోజున దుబ్బాక పట్టణంలో నిర్వహించిన అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల మద్దతుగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దుబ్బాక పట్టణంలో గత బిఆర్ఎస్ పాలనలో తట్టెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు. గతంలో స్వర్గీయ మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యంరెడ్డి హయాంలో అభివృద్ధి జరిగిందని ఇప్పుడున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గానికి కనీసం ఒక ఆధునికమైన లైబ్రరీ కూడా తీసుకురాలేదన్నారు. ఇది నీ చేత గానితనము ఇంకా దుబ్బాకను అభివృద్ధి చేస్తానని ప్రజలను మోసం చేస్తున్నావు ఎన్నికలు వచ్చాక డబ్బు సంచులతో ప్రజల్ని మభ్యపెట్టి నీచమైన రాజకీయ ప్రజాస్వామ్య బద్దంగా జరగవలసిన ఎన్నికలను ప్రజల్ని తప్పుదో పట్టిస్తూ దుబ్బాక ప్రాంతాన్ని అభివృద్ధి కాకుండా అడ్డుపడుతున్నావన్నారు. నీవల్ల నియోజకవర్గానికి శూన్యం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు తదితర ఎన్నో పనులు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన దుబ్బాక ని నేడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించి దుబ్బాక మున్సిపాలిటీలో సంపూర్ణ ఆధిపత్యం సాధించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి కొనసాగాలంటే సంక్షేమ పథకాలు మరింత విస్తృతంగా అమలవ్వాలంటే ప్రజల తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా ఉండాలని అన్నారు.



# విద్యార్థి కుటుంబానికి భరోసా

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

కుకునూరుపల్లి మండలం చిన్న కిస్టాపూర్ గ్రామానికి చెందిన ఐశ్వర్య ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది. ఇటీవల విద్యార్థి ఐశ్వర్య అనారోగ్యానికి గురైంది. సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు పంజాల ప్రశాంత్ గౌడ్, ఆధారం పౌండేషన్,డొనేటర్ పవన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేశారు. వారి వెంట వానరాశి రాజు ఉన్నారు



## “మీ ఆశీస్సులు ఉంటే 13వ వార్డును

# మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా”

- ప్రజలతో నేరుగా మాట్లాడుతున్న అభ్యర్థి
- ప్రతి ఇంటికి చేరుతున్న ప్రచారం పెరుగుతున్న మద్దతు
- బీఆర్ఎస్ అభివృద్ధికి ఓటు వేయండి కారు గుర్తు గుర్తుంచుకోండి.
- ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థి అంజలి దుర్గారెడ్డి
- వార్డు సమస్యలు తెలుసుకుంటూ ప్రజల మద్దతు కోరిన అంజలి.
- అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం ఓటర్లకు అంజలి పిలుపు
- 13వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి హామీ
- కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడింది: అంజలి దుర్గారెడ్డి



**పటాన్ చెరు మేజర్ న్యూస్..**

..ఇంద్రేశం మున్సిపాలిటీ 13వ వార్డులో ఎన్నికల ప్రచారం రోజురోజుకు ఉత్సాహంగా సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల అంజలి దుర్గారెడ్డి సోమవారం నాడు వార్డులో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రతి వీధిలో తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో ప్రచారం ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంగా అంజలి దుర్గారెడ్డి మాట్లాడుతూ “మీరే నా బలండ బలగం. మీ బిడ్డగా మీ ముందుకు వచ్చాను. ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి” అని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆమె విమర్శించారు. వార్డులో నెలకొన్న సమస్యలపై పూర్తి అవగాహనతో ఉన్నానని, గెలిపిస్తే 13వ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా అన్ని వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం, మున్సిపాలిటీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రత్యేకంగా పని చేస్తానని పేర్కొన్నారు. చివరగా బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యువశక్తి మహిళా శక్తి కలిసి ....

# అనిల్ గౌడ్‌కు అండగా.



- ఇంద్రేశం 14వ వార్డులో రాచమల్ల అనిల్ గౌడ్‌కు ఊహించని ఆదరణ
- ఇంటింటా ప్రచారానికి మహిళల భారీ స్పందన.
- యువతతో నిండిన ర్యాలీలు అనిల్ గౌడ్ విజయం ఖాయం అనే నమ్మకం.
- అభివృద్ధి కోసం ఓటేస్తామని మహిళల స్పష్టం.
- కారు గుర్తుకే ఓటు అంటూ యువత నినాదాలు.
- స్వాగత ద్వారాలు, హారతులతో అభ్యర్థికి ఘన స్వాగతం.
- సమస్యలు విన్న వెంటనే పరిష్కరిస్తానని అనిల్ గౌడ్ హామీ.



**పటాన్ చెరు మేజర్ న్యూస్.....**

పటాన్ చెరు నియోజవర్గం ఇంద్రేశం మున్సిపాలిటీ 14వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి రాచమల్ల అనిల్ గౌడ్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. ముఖ్యంగా యువత, మహిళల నుంచి భారీ మద్దతు లభిస్తూ ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ప్రతి కాలనీలో స్థానికులు హారతులు పట్టి స్వాగతం పలుకుతూ తమ సమస్యలను నేరుగా అభ్యర్థి దృష్టికి తీసుకెళ్తున్నారు. అనిల్ గౌడ్ ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలుస్తూ వార్డులో పెండింగ్ సమస్యలపై వివరాలు తెలుసుకుంటున్నారు. తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, చెత్త సేకరణ, రోడ్ల దుస్థితి, వీధి దీపాల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని “మన సమస్యలు విన్న మనిషిడ మన ఓటు అనిల్ గౌడ్‌కే” అంటూ మద్దతు ప్రకటించారు. యువత ర్యాలీలు నిర్వహిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని నినాదాలు చేశారు. కాలనీల్లో స్వచ్ఛందంగా యువకులు ప్రచారంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక పెద్దలు మాట్లాడుతూ అభ్యర్థి అందుబాటులో ఉండే నాయకుడని, గెలిస్తే వార్డులో అభివృద్ధి వేగం పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని అనిల్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ప్రజల ఆశలు నెరవేర్చడం నా బాధ్యత. 14వ వార్డును అభివృద్ధిలో ముందుండేలా తీర్చిదిద్దుతాను. ప్రతి ఇంటి సమస్య పరిష్కారం అయ్యే వరకు మీతోనే ఉంటాను” అని హామీ ఇచ్చారు. ప్రచారం రోజురోజుకు వేగం పుంజుకుంటుండగా వార్డులో ఎన్నికల వాతావరణం ఉత్కంఠగా మారింది. యువత, మహిళల మద్దతుతో ఈసారి భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని బిఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలి

## అదనపు కలెక్టర్ పాండు

**సంగారెడ్డి, మేజ న్యూస్ ప్రతినిధి.**

...జిల్లాలో ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉండేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పాండు మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.

**ముఖ్యంగా సమర్థవంత**

మైన కమ్యూనికేషన్ ప్లాన్ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ నుండి మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అన్ని డిస్ట్రిబ్యూషన్‌రిసెప్షన్ (డి.ఆర్.సి) కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక



వసతులు, తాగునీటి సౌకర్యం, భోజన ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని సూచించారు. పోలింగ్ రోజున కూడా పోలింగ్ సిబ్బందికి భోజన సదుపాయం కల్పించాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ మెటీరియల్ తో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్ వాహనంతో మాత్రమే తరలించాలని తెలిపారు.

పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను డీజీటీ వాహనంలో ముందు, వెనుక ఎస్కార్ట్ వాహనాలతో మాత్రమే స్ట్రాంగ్ రూములకు తరలించాలని సూచించారు. జోనల్ ఆఫీసర్లు, ఆర్వోలు, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రం వారీగా కౌంటర్ల ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, రూట్ వారీగా బస్సుల ఏర్పాటు, పోలింగ్ కు ముందు రోజు పోలింగ్ కేంద్రాలలో చేపట్టాల్సిన ఏర్పాట్లు తదితర అంశాలపై జడ్పీ సీఈఓ కీలక సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డీఆర్డీఓ అదనపు పీడీ బాలరాజ్, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లి గ్రామంలో ఆరు ప్రత్యేకమైన తీర్మానాలు



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**

మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలోని అప్పాజీపల్లి గ్రామంలో ప్రత్యేక తీర్మా నాలు తీసుకున్న సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజిని)

**తీర్మానించబడిన అంశాలు:**

1. బాల్య వివాహాల నిషేధం

మా గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని నిర్ణయించడమైనది. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని గ్రామస్తులకు అవగాహన కల్పించాలి. వివాహం చేసేవారు మరియు దానికి సహకరించే వారు (పురోహితులు, ఫోటోగ్రాఫర్లు, క్యాటరింగ్ వారు) శిక్షార్హులని నోటీసులు జారీ చేయాలి.

2. కోతుల బెడద నివారణ

గ్రామంలో కోతుల వల్ల పంటలు మరియు ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి తక్షణ చర్యలు చేపట్టాలి.

అటవీ శాఖ అధికారుల అనుమతితో కోతులను పట్టుకుని దూరంగా ఉన్న అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించడమైనది.

3. మద్యపాన నిషేధం/నిరోధం

గ్రామ పొలిమేరల్లో బెల్ట్ షాపులను మరియు అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధించాలని సభ నిర్ణయించింది.

మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.

4. మహిళా భవన నిర్మాణం

మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశాల కోసం, శిక్షణ తరగతుల కోసం గ్రామంలో ఒక శాశ్వత మహిళా భవనం (మీుప్త్రఅశ్రీు దీప్ఘుఝుఅ) నిర్మించాలని తీర్మానించడమైనది.

దీని కోసం తగిన స్థలాన్ని కేటాయించి, పంచాయతీ నిధులు లేదా ప్రభుత్వ గ్రాంటుల ద్వారా నిధులు సమీకరించాలని నిర్ణయించారు.

5. మా ఊరు – నా వారసత్వం

కేంద్ర ప్రభుత్వ "మేరా గావ్ మేరీ ధరోహర్" (MGMD) పథకం కింద మన గ్రామ చరిత్ర, సంప్రదాయాలు, కట్టడాలు మరియు కళలను డిజిటల్ రూపంలో భద్రపరచాలని నిర్ణయించడమైనది.

గ్రామంలోని పురాతన ఆలయాలు, చారిత్రక ప్రాధాన్యత ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేయాలని తీర్మానించారు

6. సెగ్రిగేషన్ షెడ్ మార్పు – మైనింగ్ ప్రభావం

ప్రస్తుతం ఉన్న చెత్త శుద్ధి కేంద్రం (Segregation Shed) సమీపంలో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతుండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావున, పాత సెగ్రిగేషన్ షెడ్‌ను అక్కడి నుండి తొలగించాలని (=వఎశీఝుశ్రీ) నిర్ణయించడమైనది. మైనింగ్ ప్రభావిత ప్రాంతానికి దూరంగా, గ్రామానికి అనువైన వేరొక చోట కొత్త షెడ్ నిర్మించాలని (Relocation) ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. ఇట్టి గ్రామ సభ నకు గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ గారు ఉప సర్పంచ్ చలం నర్సింలు గారు , వార్డు మెంబర్లు సదల నర్సింలు, కన్నె బోయిన శేఖరయ్య, రామాంజశీ, మానేపల్లి సావిత్రి, కాదురి సుశీల గార్లు, పంచాయతీ సెక్రటరీ ఫణీంద్ర కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ సత్య నారాయణ , చీ+ూ నవనీత గారు, జశీ అశోక్ గారు గారు గ్రామ మహిళ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థి మంజులత నాగరాజు గౌడ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ప్రచారం లో చివరి రోజు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మంజులతా నాగరాజుగౌడ్ ప్రచారం హోరెత్తించారు. అనుభవం ఉన్న వ్యక్తిగా ప్రజల అవసరాలు, సమస్యలు తనకు బాగా తెలిసినవేనని ఆమె అన్నారు. ఆ అనుభవంతోనే ఎన్నికల బరిలోకి దిగానని, మరింత సమర్థంగా సేవలు అందిస్తానని చెప్పారు. వార్డు



ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజ్, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే విద్య, మహిళలు, యువత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తానని స్పష్టం చేశారు. వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. వార్డు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని, చేతి గుర్తుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్త అని అన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి వెంకటేశం ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# తపస్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుజ్జరి రవి.

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్ద శంకరంపేట కు చెందిన గుజ్జరి రవి ఎన్నిక య్యారు.. ఏడుపాయలలో నిర్వహి ంచిన జిల్లా కార్యవర్గ సమావే శంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్య దర్శుల సమక్షంలో మెదక్ జిల్లా తపస్సు ఉపాధ్యక్షుడు ఎంపిక చేశారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జడ్డి ఎల్లం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులకు తరుణ్ జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రకటించినందుకు. గుజ్జర్ రవి తపస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు జిల్లాలో తపస్ బలోపేతానికి ధనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు...

# ప్రజల తీర్పు స్పష్టం..! కోహిర్ మునిసిపాలిటీ కాంగ్రెస్సే..!

## ఎన్నికల ప్రచార భారీ ర్యాలీలో మాజీ మంత్రి చంద్రశేఖర్



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

కోహిర్ పట్టణంలోని మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం భారీ బైక్ ర్యాలీతో ప్రారంభమై 16 వార్డుల అభ్యర్థులకు మద్ధతుగా బీదర్ బేస్ వద్ద నిర్వహించిన రోడ్ షో నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్ మాట్లాడుతూ పది సంవత్సరాల బి.ఆర్.స్ పాలనలో కోహిర్ పట్టణం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని, ఎక్కడికి వెళ్లిన ప్రజల బాధలు వర్ణనాతీతం ఒక్కరు కూడా వారి పాలనలో వారిని పట్టించుకున్నా పాపాన పోలేదని, ప్రజలకు మాట ఇస్తున్నామని, ప్రకటించిన 16 వార్డు సభ్యులను మీరు ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధిని మీ ముందుకు తీసుకువచ్చి గెలిచిన సభ్యులతో పని చెప్పించే బాధ్యత తమదేనని, రాష్ట్రంలో ప్రజా పాలన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమా పథకాలు అమలుఅవుతున్నాయి. ఈ అభివృద్ధి పరంపరంగా కొనసాగలంటే అధికార పార్టీకి ఓటు వేసి కోహిర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శంషీర్, ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి, హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసియొద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, 16 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కోహిర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గడ్డి మందు మేసి 6 గొర్రెల మృతి..

## 55కు చికిత్స.. రూ.60 వేల ఆస్తి నష్టం.

## పశువైద్యులు అందుబాటులో లేకపోవడమే కారణమంటూ ఆరోపణలు.



**మర్కుక్ మేజర్ న్యూ స్:**
-మండల కేంద్రమైన మర్కుక్‌లో సోమవారం గడ్డి మందు (పెస్టిసైడ్) పిచికారీ చేసిన మేత మేసిన కారణంగా గొర్రెలు విషప్రయోగానికి గురైన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో ఆరు గొర్రెలు మృతి చెందగా, 55 గొర్రెలు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. సుమారు రూ.60 వేల మేర ఆస్తి నష్టం జరిగింది.మండల కేంద్రానికి చెందిన అయ్యన్నగారి కరుణాకర్ తన గొర్రెల మందను సమీప వ్యవసాయ పొలానికి మేతకు తీసుకెళ్లగా, ఇటీవల రసాయనాలు పిచికారీ చేసిన గడ్డి మేయడంతో కొద్దిసేపటికి గొర్రెలు ఒక్కసారిగా కూలిపోవడం ప్రారంభించాయి. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే పశు వైద్య అధికారులకు సమాచారం అందించారు.స్పందించిన పశువైద్యులు డా. రమేష్, డా. శిరీష సంఘటనా స్థలానికి చేరుకుని 55 గొర్రెలకు అత్యవసర చికిత్స అందించారు. అయినప్పటికీ తీవ్రంగా ప్రభావితమైన ఆరు గొర్రెలు మృతి చెందాయి.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనాలు పిచికారీ చేసిన తర్వాత కనీసం రెండు మూడు రోజుల పాటు పశువులను ఆ ప్రాంతంలో మేతకు వదలకూడదని రైతులకు సూచించారు. అప్రమత్తత లేకపోవడం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.అయితే, పశువైద్య సిబ్బంది తక్షణం అందుబాటులో లేకపోవడమే నష్టం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నష్టపోయిన కాపరి కుటుంబానికి ప్రభుత్వం తగిన పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జిల్లా అధ్యక్షునికి ఘనంగా సన్మానం




**మిరుదొడ్డి , మేజర్ న్యూస్.**
మండల పరిధిలోని మల్లుపల్లి లింగాయత్ లు మిరుదొడ్డి మండల లింగాయత్ లింగ బలిజ అధ్యక్షుడు పూడూరి శ్రీనివాస్ అధ్వర్యంలో ఆదివారం రోజున కొమురవెల్లి ఆలయంలో వీరశైవ లింగాయత్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం శ్రీ మల్లిఖార్జున స్వామిని దర్శించుకొని ఆలయ ప్రధాన పూజారి పెద్ద మల్లన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లింగాయత్ కమిటీ సభ్యులను ప్రధాన పూజారి పెద్ద మల్లన్న వారిని శాలువాలతో సత్కరించి. పూలధండలతో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ను మండల అధ్యక్షుడు పూడూరి శ్రీనివాస్ మల్లుపల్లిలో వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణం. మరియు కమిటీ హాల్ కు నిధులు కేటాయించాలని కోరగా అందుకు పూర్తిగా సహాకరిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పూడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ... ముందుగా మండల లింగ బలిజ ప్రజలందరికి నమస్కారాలు తెలియజెస్తూ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్ను కున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ మన మిరుదొడ్డి మండల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని. మిరుదొడ్డి మండల కులస్తుల అందరితో కలసి వీరశైవ లింగాయతుల అభివృద్ధికి ఎళ్లవెళలా కృషి చేస్తానన్నారు.మండల కమిటీ హాల్ కు, మరియు మల్లుపల్లిలో వీరభద్ర ఆలయ నిర్మాణానికి కృషి చెస్తానని జిల్లా అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ పూర్తిగా హామీ ఇచ్చారని తెలిపారు..ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మండల ప్రధాన కార్యదర్శి పూడూరి రాజు,కమిటీ సభ్యులు పూడూరి వీరభద్రస్వామి, పూడూరి కృష్ణ, పూడూరి మహేష్, పూడూరి సతీష్,పూడూరి దినేష్, పూడూరి విశ్వం, పూడూరి చంద్రబాబు తదితరులు ఉన్నారు.....

# ఉన్నత పాఠశాల దామరకుంట యందు విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



**మార్కుకు మేజర్ న్యూస్:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట, మర్కుక్ మండలం ,యందు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో 10 వ తరగతి విద్యార్థులు, వివిధ పాత్రలలో చాలా చక్కగా వారి వారి బాధ్యతలను నిర్వహిస్తూ ఎంతో ఆనందదాయకంగా నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గా, గుర్వనీ ప్రణయ్ , మండల విద్యాధికారిగా పురం సాయి కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు గా అప్పాల రసజ్ఞ, మిగతా విద్యార్థులు వివిధ అంశాలను చక్కగా బోధించి ఈ కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా ముగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి అయిన శ్రీ ఏ . వెంకట రాములు , పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి బాల్ రెడ్డి , 10 వ తరగతి, క్లాస్ టీచర్ ఉపాధ్యాయులు వై వెంకట్ నరసింహా రెడ్డి , కేశవ రెడ్డి గారు ,సుభాష్ చంద్ర ,, మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ప్రతిభను వెలికి తీయడానికి చెలిమి దోహదం



**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**
పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి సామాజిక అంశాలను అభివృద్ధి చేయడానికి చెలిమి కార్యక్రమం బోధపడుతుందని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో సోమవారం చెలిమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఒరిగామి ఆర్ట్ పై కలర్ పేపర్లతో వారికి నచ్చిన బొమ్మలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు తమకు నచ్చిన అంశాల్లో ప్రతిభను కనబరిచాలని సూచించారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయురాలు జయశీల పాఠశాల ఉపాధ్యాయులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యం..

## -కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి.

## -సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ కవిత



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**
ప్రజల అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పార్టీ మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో రూ.20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ ముక్కీస కవితతో కలిసి రత్నాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఏఈ తిరుపతి రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ హరీష్,గ్రామ శాఖాధ్యక్షుడు రెడ్డి రామకృష్ణారెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి:

## జిల్లా విద్యాధికారి విజయ

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలనీ పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని మెదక్ జిల్లా విద్యాధికారి విజయ అన్నారు. సోమవారం నాడు మండలంలోనీ పలు ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా మండలంలోనీ రాయిలాపూర్ ఉన్నత పాఠశాలను,అనంతరం కౌడిపల్లి లోని బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్దంగా ఉండాలని టివి, ఫోన్లకు దూరంగా ఉండాలి సూచించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. దత్తత తీసుకున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అలాగే ఉదయం ఐదు గంటలకే స్టడీఅవర్ వేకప్ కాల్ చేయాలని ఉపాధ్యాయులను సూచించారు. అదే పాఠశాలలోని మూడవ తరగతిలో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెదక్ ప్రభుత్వ వెస్లీ బాలికల పాఠశాలలో చదివి ఇదే జిల్లా కు డిఈఓ గా రావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా విద్యార్థులతో తన సంతోషాన్ని పంచుకున్నారు. మీరు కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన తమ తల్లి దండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు.అనంతరం పలు విషయాలపై పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఓం ప్రకాష్, సాజిద్, తోటి ఉపాధ్యాయ యులు ఉన్నారు.

